మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# క్రీడాస్థలాలు కబ్జా..?

### 10 ల్యాండ్స్ పేరుకే..

### పదేళ్ల కింద చూపిన జిపి ల్యాండ్ నేడు మాయం

### భూత్పూర్ మున్సిపాలిటీలో అధికారుల నిర్వాకం

**మహబూబ్‌గర్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** వెంచర్ చేసినప్పుడు లేఅవుట్లో చూయించిన జిపి లాండ్లు (10 ల్యాండ్స్) ఇప్పుడు మాయం అయ్యాయి. గతంలో చూయించిన జిపి ల్యాండ్ ఇప్పుడు మళ్లీ ఎంచక్కా అమ్మేసి సొమ్ము చేసుకుంటున్న తీరు భూత్పూర్ మున్సిపాలిటీలో చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళ్తే భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని పంచవటి కాలనీలో సర్వే నెంబర్64లో గత పది సంవత్సరాలు క్రితం వెంచర్ ఏర్పాటు చేశారు. అదే వెంచర్లో అప్పట్లో భూత్పూర్ గ్రామపంచాయతీకి 400 గజాల స్థలాన్ని క్రీడా మైదానం అభివృద్ధి కోసం వదిలేశారు. అదే విధంగా సర్వే నెంబర్ 37 మునిరంగస్వామి గుడివెనుక భాగంలోని జీపీ ప్లాట్ దశరథరామారావు వెంచర్‌లోని జీపీ ప్లాటును చైర్మెన్ అండ చూసుకొని ఓ వ్యక్తి కబ్జా చేసినట్లు తెలుస్తుంది. గత 10 ఏళ్లగా అధికారులు దృష్టి సారించకపోవడంతో పార్కుల కోసం వదిలిన భూముల పై రాజకీయ నాయకులకు కన్ను పడింది. ఎలాగైనా కబ్జా చేయాలనే ఉద్దేశంతో అప్పట్లో ప్లాట్లు చేసిన వ్యక్తి కలిసి కుమ్మక్కై అదే సర్వే నెంబర్ 64లో కోర్టు కేసులున్నా డిటిపిసి లే అవుట్ చేసి పేద ప్రజలకు ప్లాటు అమ్ముతున్నా కమిషనర్, రెవెన్యూ అధికారులు బినామీ పేర్లపై రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం మార్కెట్ విలువ కోటి రూపాయలపైన ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాలకు, మున్సిపల్ కార్యాలయానికి స్థలం లేక నానా ఇబ్బందులు పడుతుంటే నాయకులు అధికారులు అవేమి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతోపాటు పట్టణంలో చాలా ఇండ్లు అనుమతి లేకుండా నిర్మాణం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. భూత్పూర్ మున్సిపాలిటీలోని చాలా వరకు వెంచర్లలో ఖాళీ స్థలాల్లో పరిశీలించి మున్సిపాలిటీకి ఇచ్చిన ప్లాట్లలో అక్రమాలకు గురైన ప్లాట్లను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని పుర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా భూత్పూర్ మున్సిపాలిటీలో రెగ్యులర్ కమిషనర్ లేక తాత్కాలిక అధికారులతో నెట్టుకు రావడం, పాలకవర్గానికి ఆడింది ఆట పాడింది పాటగా మారినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఇంటి పన్నులు అధికంగా విధించి మున్సిపల్ ప్రజలకు మోయలేని భారంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులు మాత్రం అవినీతి చేసే నాయకులకు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు చెబుతున్నారు.


గతంలో జీపీ ల్యాండ్ చూపిన స్థలం నేడు కబ్జా చేసిన దృశ్యం

### హైదరాబాద్‌కు వెళ్లిన

## గ్రూప్-4కు ఎంపికైన ఉద్యోగులు

**గద్వాల, డిసెంబరు 4 ప్రభాతవార్త :** జిల్లాలో టీజీపీఎస్సీ గ్రూప్ -4 పరీక్షల్లో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు తెలిపారు. బుధవారం ఐ.డి.ఓ.సి ఆవరణలో ఏర్పాటు చేసిన బస్సులను అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకల్లో భాగంగా పెద్దపల్లిలో జరిగే యువ వికాసం కార్యక్రమానికి గ్రూప్-4 కు ఎంపికైన అభ్యర్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా నుండి ఎంపికైన 98 మంది గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేస్తారని తెలిపారు. జిల్లా ఐ.డి.ఓ.సి నుండి ఉదయం మూడు (3) ప్రత్యేక బస్సుల్లో అందరినీ పెద్దపల్లికి తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రయాణ సమయంలో అభ్యర్థులకు భోజనం, త్రాగునీటి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. వీర భద్రప్ప, ఎస్సి కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


జెండా ఊపి బస్సులను ప్రారంభిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్‌ది ప్రజా వ్యతిరేక పాలన

### బీసీ కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు ఆచారి

### జడ్చర్లలో బిజెపి భారీ ర్యాలీ

**జడ్చర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** కాంగ్రెసు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు వందల హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు జరగలేదని ప్రజలను నయవంచన చేస్తూ మోసం చేస్తూ ప్రజా వ్యతిరేక పాలనా కొనసాగిస్తుందని బీసీ కమిషన్ జాతీయ మాజీ సభ్యుడు ఆచారి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయినా 6 గ్యారెంటీలు 66 మోసాలకు నిరసనగా జడ్చర్లలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అనంతరం నేతాజీ చౌరస్తాలో సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన మహిళలకు 2500 రాలేదని, రైతుబంధు రైతు బీమా అమలు కాలేదని, రుణమాఫీ ఉచిత కరంటు అందరికీ దరి చేరలేదని ఏ ఒక్క హామీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. అనంతరం నాయకులు మాట్లాడారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు బాలా త్రిపుర సుందరి, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, ఎడ్ల బాలవర్ధన్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, పట్టణాధ్యక్షుడు నాగరాజు, యువర్ మోర్చా అధ్యక్షుడు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఆచారి

### పోలీసుల సంక్షేమానికి

## ఐఓసీఎల్ పెట్రోల్ బంకు

**-జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ను అభినందించిన కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా పోలీసుల సంక్షేమానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అవసరమైన నిధులను, వనరులను సమకూరుస్తూ పెద్దపీట వేస్తున్నారని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పోలీసు సంక్షేమ పెట్రోల్ బంక్‌ను బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సికింద్రాబాద్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ డీఎం సుదీప్తమిశ్రా,అదనపు ఎస్పీలతో కలిసి నాగర్‌కర్నూలు జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ పోలీసుల సంక్షేమ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పెంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ పోలీసు సంక్షేమానికి కొద్ది మొత్తంలో మాత్రమే నిధులు మంజూరు కావడంతో - మిగతా2లో..


ఐఓసీఎల్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## నాగర్‌కర్నూల్ జిల్లా నూతన డీఈఓగా ఎ.రమేష్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎ.రమేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ ఎ.రమేష్‌కుమార్‌కు కార్యాలయ ఏసీ రాజశేఖర్‌రావు, పర్యవేక్షకులు నాగేందర్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్‌రావు, సెక్టోరియల్ అధికారులు, పలువురు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈఓగా పనిచేస్తూ ఎ.రమేష్ కుమార్ బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు డీఈఓగా వచ్చారు.


బాధ్యతలు చేపడుతున్న ఎ.రమేష్‌కుమార్

# కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామ రక్ష

- మన పాలమూర్ బిడ్డ సీఎం కావడం... మన పాలమూరు ప్రజల అదృష్టం...
- గత పాలకుల చేసిన అప్పులకు సీఎం రేవంత్ రెడ్డి రూ.70 వేల కోట్ల రూపాయల వడ్డీ కడుతున్నారు
- పదవులకు వన్నె తెచ్చేలా పని చేయాలి
- ముల్కనూర్ మార్కెట్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కల్వకుర్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త:**కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామ రక్ష అని, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంస్కరణలు దేశాన్ని ఆదర్శమని, ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ దేశానికి రక్ష అని మంత్రి జూపల్లి పేర్కొన్నారు.60ఏళ్లతరువాత పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి సీఎం కావడం మనపాలమూరు ప్రజల అదృష్టమని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ప్రణాళికలను అమలు చేస్తున్నారని అన్నారు. బుధవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లలో ఎవ్వరూ చేయని విధంగా అప్పులను గత సీఎం కేసీఆర్ పదేళ్లలో చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో కి నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సిఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు గొప్పలు చెప్పుడే తప్ప రాష్ట్రానికి చేసింది శూన్యమని మంత్రి జూపల్లి ఎద్దేవా చేశారు. కేసీఆర్ చెప్పినట్లు ధనిక రాష్ట్రాన్ని 7లక్షల కోట్ల రూపాయల అప్పు కూపంలోని నెట్టారని అన్నారు. గత పాలనలో సర్పంచులు బిల్లుకు కూడా దండుకున్నారని మంత్రి జూపల్లి అన్నారు. కాంగ్రెస్ హయాంలో సాగు నీటి ప్రాజెక్టలకు రూప కల్పన చేశామన్నారు. కాంగ్రెస్ పాలనలో చేసిన ప్రాజెక్ట్‌లను పూర్తి చేయలేదని, కొత్త ప్రాజెక్టులను యెట్లా పూర్తి చేశారన్నారు. గత సీఎం కేసీఆర్ చేసిన అప్పులకు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి 70 వేల కోట్ల రూపాయల వడ్డీ కడుతున్నారని మంత్రి అన్నారు. గత సీఎం కేసీఆర్ రింగ్ రోడ్డు నిధులను పక్కదారి పట్టించారని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఇప్పటి వరకు నీటి వాటాను అలకేషన్ చేయలేదని మంత్రి అన్నారు. మన అలవాట్లు మనలను ఆర్థికంగా వెనుకబడేలా చేస్తాయని పేర్కొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**పదవులకు వన్నె తెచ్చేలా పని చేయాలి..**

కల్వకుర్తి నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం పదవులకు వన్నె తెచ్చేలా పని చేయాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కల్వకుర్తి మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాలక వర్గం కృషి చేయాలని పేర్కొన్నారు. వేరే మార్కెట్ కమిటీ అందజేసిన డబ్బులను వెనక్కి తెచ్చేలా కృషి చేస్తానని మంత్రి జూపల్లి హామీ ఇచ్చారు. నాయకులు కోరిన రుణ మాఫీ, పాల రైతుల బకాయిలు వెంటనే పూర్తి స్థాయిలో వారికి అందేల చూస్తానని హామీ ఇచ్చారు. మల్కనూర్ సొసైటీ రైతులను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కల్వకుర్తి పాలక వర్గానికి సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీఏసీఎస్ చైర్మన్‌లు జనార్దన్ రెడ్డి,భాస్కర్ గౌడ్, గురువయ్య, కౌన్సిలర్‌లు బాలునాయక్, గోరటి శ్రీనివాసులు, ఏజాస్, లక్ష్మి రాంరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహా సభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి,మాజీజడ్పీటీసీ అశోక్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి,మండలపార్టీ అధ్యక్షులు మోతీలాల్, శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, బన్నె శ్రీనివాస్ యాదవ్, భూపాల్‌రెడ్డి,అలీ మాజీ జడ్పీటీసీ వావిళ్ల వెంకటమ్మ, పర్వత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్


బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్

**కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వావిళ్ల ఉమా మనీలా సంజీవ్‌యాదవ్ ప్రమాణ స్వీకారం...**

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం బుధవారం ప్రమాణ స్వీకారం చేపట్టారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా వావిళ్ల మనీలా సంజీవ్ యాదవ్,వైస్ చైర్మన్‌గా పండిత్‌రావు, డైరెక్టర్లుగా రమాకాంత్‌రెడ్డి, పాలెపు కొండలు,రాంరెడ్డి,మసూద్,రాజశేఖర్, ముస్తాఫా, భీమ్లా, రామకృష్ణారెడ్డి, యాదయ్య,కృష్ణయ్య, నారాయణరెడ్డిలచే మంత్రి, ఎమ్మెల్యేలు, మార్కెట్ కమిటీ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

# రూ.10కోట్ల నిధులతో సబ్ స్టేషన్‌ల ఏర్పాటు

### గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం సబ్ స్టేషన్ల నిర్మాణాలు : ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి

**బాలానగర్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని నందారం, నేరేళ్లపల్లి, గౌతాపూర్ గ్రామాలలో సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో 33/11 సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే గంగాధర్ పల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం పెద్దరేవెల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి, చిన్న రేవల్లిలో అంగన్వాడి భవనానికి, చిన్న రేవల్లి నుండి పెద్దచెల్క తాండ కు బిటి రోడ్డు, తిరుమలగిరి నుంచి రామస్వామి గుట్ట మరియు పెద్దబావి తాండ నుంచి గౌతంపల్లి తండా వరకు బిటి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బాలానగర్ మండలానికి కేవలం ఐదు సబ్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని, నేను ఎమ్మెల్యే అయిన సంవత్సరం లోపు మూడు సబ్ స్టేషన్ లను మంజూరు చేయించానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ సబ్ స్టేషన్ల నిర్మాణం ఏప్రిల్ లోపు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. రైతన్నలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి ఈ సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. ఇక్కడ వ్యవసాయం ఎక్కువగా భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నందున బోరు మోటర్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి ఈ సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేపడుతున్నామని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అయినందున గెలిచిన ఒక సంవత్సరం లోపే మండలంలో దాదాపు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న జడ్చర్ల నియోజకవర్గ విద్యార్థులు అందరికీ షూస్, బ్యాగు,ఒక వాటర్ బాటిల్ తన సొంత నిధులతో ఉచితంగా పంపిణీ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి


డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# అభివృద్ధిని ఇక ఎవరూ ఆపలేరు..

### మహిళలు చదువుకుంటే సమాజం అభివృద్ధి

### మహబూబ్‌నగర్ ఎడ్యుకేషనల్ హబ్‌గా ఎదగాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 4 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎదుగుదలను ఇక ఎవరూ ఆపలేరని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.బుధవారం మహబూబ్‌నగర్‌లోని ఆల్ మదినా బిఎడ్‌కళాశాల (మదినాఎడ్యుకేషనల్ సొసైటీ)ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై,మాట్లాడుతూ మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ ఒక విద్యాసంస్థను నెలకొల్పి గత 40సంవత్సరాలుగా విద్యకు చేస్తున్న సేవలు అమోఘం అని,ఈ సందర్భంగా మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ వారిని అభినందించారు.బాలికలు, మహిళలు బయటికి వచ్చి చదువుకొన్నప్పుడే సమాజం బాగుపడుతుందని సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర చాలాగొప్పదని ఆయన స్పష్టం చేశారు.డిజిటల్ విధానంలో విద్యాభ్యాసం నేర్చుకొని భవిష్యత్తు తరాలకు అందించటానికి ప్రయత్నం చేయాలని సూచించారు.ఆల్‌మదినా కళాశాలకు తాను డిజిటల్ బోర్డు అందిస్తానని,8,9,10 తరగతులకు సంబంధించిన అన్ని సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్స్‌ను పెన్‌డ్రైవ్‌లలో క్రోడీకరించి అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కేవలం ప్రభుత్వంలో వచ్చే టీచర్ ఉద్యోగం మాత్రమే టీచర్ ఉద్యోగం కాదని, మీరు ఇంట్లో ట్యూషన్ చెప్పినా, ప్రైవేటు పాఠశాలల్లో టీచర్‌గా పనిచేసినా మీరు టీచర్ అనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలి అని, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనది అని ఆయన అన్నారు. మన ముఖ్యమంత్రి కూడా మన మహబూబ్‌నగర్ జిల్లాను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయుటకు అన్ని విధాలా సహకారం అందిస్తున్నారని, గతంలో మహబూబ్‌నగర్ అంటేనే పిల్లల మర్రి, పాలమూరుగా ప్రపంచంలో గుర్తింపు ఉండేదని, రానున్న రోజుల్లో మహబూబ్‌నగర్ ఎడ్యుకేషనల్ హబ్‌గా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మహబూబ్ నగర్ జిల్లాలో మైనారిటీ ఇంజనీరింగ్ కళాశాల కోసం ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆల్ మదినా బిఎడ్ కళాశాల తరుపున ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులకు తన సొంత నిధులతో - మిగతా2లో..


ఎమ్మెల్యే కు జ్ఞాపికను అందజేస్తున్న ఆల్ మదీనా కళాశాల నిర్వాహకులు

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

### సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 4 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యమైనదిగా ఉండాలని, ఆ భోజనాన్ని ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ రేవల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతో పాటు, తల్పునూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల,ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రం, ను ఆకస్మికంగా సందర్శించారు. కేజీబీవీలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం విద్యార్థుల కొరకు వండిన భోజనం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని అన్నారు.స్టాక్ వచ్చినప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని,విద్యార్థుల సమక్షంలోనే వాటిని దించుకోవాలని సూచించారు.వంట సామాగ్రికి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.తల్పునూరు జెడ్పి పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తలుపులు, కిటికీలు, గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ను ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యంకు నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ కి ధాన్యం తెచ్చిన తర్వాత రిజిస్టర్ లలో ఎంట్రీ చేయాలని, తూకం వేసిన తర్వాత తప్పకుండా ట్యాబ్ ఎంట్రీ కూడా చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి సెంటర్లో కూడా ఇదే విధంగా అన్ని రిజిస్టర్లు మెయింటైన్ చేయడంతో పాటు తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లను కూడా అందుబాటులో ఉంచాలని ఏపీఎంకు సూచించారు. జెడ్పి సీఈఓ యాదయ్య, డిపిఆర్ఓ సీతారాం, రేవల్లి తహసిల్దార్ లక్ష్మిదేవి, ఎంపీడీవో నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.


విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన

## ప్రతి హామీని నెరవేరుస్తాం

**ఖిల్లాఘణపురం డిసెంబరు 4 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ ఆయన ప్రసంగించారు. అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును మంజూరుచేస్తామని హామీని ఇచ్చారు. గృహ నిర్మాణానికి - మిగతా2లో..


అప్పారెడ్డిపల్లి గ్రామంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే

## పోలీస్ జాగిలాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ సుభాష్ రోడ్‌లోనీ పత్తి బజార్ కాలనీలో గల పాత పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ ఖాళీ స్థలంలో పోలీసు జాగిలాల కోసం ఏర్పాటు చేసిన గదులను, జాగిలాలను జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం పరిశీలించారు. ఖాళీ స్థలం మొత్తం క్లీన్ చేయించాలనీ, మొక్కలు నాటాలని ఆర్ఐ కి సూచించారు. ప్రతి రోజూ వాటికి ఫుడ్ సమయానికి అందించాలని మెనూ ప్రకారం ఏర్పాటు చేయాలని, జాగిలాలతో తరచుగా జిల్లాలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అలాగే నూతనంగా శిక్షణ పొంది వస్తున్న స్నైపర్ డాగ్ లక్కీ కోసం నూతన గదిని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో పోలీస్ జాగిలాలను జిల్లా ప్రజల భద్రత, రక్షణ కొరకు జిల్లాలో దొంగతనాలు, హత్యలు, మాదకద్రవ్యాలను మొదలగు వాటిని త్వరితగతిన గుర్తించే విధంగా పోలీసులకు సహాయంగా శిక్షణ పొందిన జాగిలాలు జిల్లా కేంద్రంలోనే ఉంటాయని అత్యవస సమయంలో వాటి సేవలు వినియోగించుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఎస్పీతో పాటు ఆర్ఐ నరసింహ, పోలీస్ జాగిలాల శిక్షకులు కానిస్టేబుల్స్ రాజేశ్వర్ రెడ్డి, రవి, నరేందర్ తదితరులు ఉన్నారు.



పోలీసు జాగిలాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

## భూత్పూర్ మండలంలో డీఈఓ పర్యటన

### పలు పాఠశాలల్లో న్యాస్ పరీక్షల తనిఖీ

**భూత్పూర్,డిసెంబరు 4,ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖాధికారి ప్రవీణ్‌కుమార్ బుధవారం భూత్పూర్ మండలంలో ఆకస్మిక పర్యటన జరిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే(న్యాస్) పరాక్ పరీక్షల్ని ఆయన తనిఖీ చేశారు.భూత్పూర్ మండలం లోని పాతమొల్గర,కొత్తకప్పెటలతో పాటు డీఈఓ పలు తండాలల్లోని ప్రభుత్వపాఠశాలల్లో మూడు,ఆరుతరగతుల విద్యార్థిని విద్యార్థుల సామర్థ్య పరీక్షలను ఆయన పరిశీలించారు.మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా అక్షయ పాత్ర ఆహార పదార్థాలను చూసి న్యూట్రి గార్డెన్ పరిశీలించారు.డీఈఓ వెంట జిల్లా ఉమ్మడి పరీక్షలబోర్డు అధిపతి వెంకట్రాములు,జిల్లా అకాడెమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంఓ) దుంకుడు శ్రీనివాస్,విద్యాశాఖాధికారి ఉషారాణి,సీఆర్పీలు ఇక్రమ్,ఠాగూర్,నాగేంద్రం,ప్రధానోపాధ్యాయులు కడపవెంకట్‌నారాయణ(కొత్తకప్పెట),మొహ్మద్‌అలీ(పాతమొల్గర) పాల్గొన్నారు.



న్యాస్ పరీక్షలను పరిశీలిస్తున్న డీఈఓ

## ప్రభుత్వ పథకాలపై కళా రూపంలో అవగాహన

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బుధవారం దామరగిద్ద మండల పరిధిలోని బాపన్ పల్లి, మొగల్ మడ్క,మద్దెల్ బీడ్ గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో పల్లె బాటలో వివరించారు. ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న రుణమాఫీ ఆరోగ్యశ్రీ, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, 500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని అలాగే రైతుల కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మద్దతు ధరకే కొంటున్నారని రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని అమ్మాలని దళారుల దగ్గరికి వెళ్లి మోసపోవద్దని కళాకారులు ఆటపాటల ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పంచాయతీ సిబ్బంది మాజీ ప్రజాప్రతినిధులు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్, కిరణ్, నరసింహ, బాలయ్య, లక్ష్మి, అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## చిన్నరాజమూర్ దేవస్థానంలో వేలంపాటలు

**దేవరకద్ర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ ఆంజనేయస్వామి దేవస్థానంలో రాబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు వేలం పాటలను నిర్వహించారు. దేవాలయం ఆవరణలో జరిగిన ఈ వేలంపాటలలో జాతర సందర్భంగా నెల రోజులపాటు టెంకాయలు విక్రయించడానికి వేసిన వేలం పాటలో నత్తికుర్మయ్య అనే వ్యక్తి రూ.2లక్షల57వేలకు పాట పాడి కైవసం చేసుకొన్నారు.అలాగే దేవస్థానంలో ఏడాది పాటు తలనీలాలు ప్రోగు చేసుకొనుటకు గాను జి.శ్రీనివాసులు అనే వ్యక్తి రూ.4లక్షల71వేలకు పాట పాడి కైవసం చేసుకొన్నారు.ఏడాది పాటు కొబ్బెర చిప్పలు ప్రోగు చేసుకొనుటకు గాను రూ.85వేలకు పాట పాడి కైవసం చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ వీణాధరి,వంశపారపారం ధర్మకర్త,చైర్మెన్ రాఘవేంద్రాచారి,మేనేజర్ ప్రసాద్‌లతో పాటు గ్రామస్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్థాయి వాలీబాల్

## క్రీడకు ఎంపికైన విద్యార్థికి ఎస్పి సన్మానం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. వాలీబాల్‌లో నేషనల్‌కు సెలెక్ట్ అయిన గుండుమల్ జడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని కే.లావణ్య వాలీబాల్ కోచ్ ఎండి.సాదిక్ బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మెదక్‌లోని చేగుంటలో రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయిలో 7వ తేది నుండి 16 తేది వరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అందుకు ఎస్పీ విద్యార్థిని, విద్యార్థి తండ్రి నగేష్‌ను కోచ్ ఎండి సాధిక్‌ను అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది. విద్యార్థిని జాతీయస్థాయిలో రాణించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో గెలువాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని అలాగే రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడలలో పాల్గొనాలని ఎస్పీ తెలిపారు.

## మరికల్ నూతన ఎస్సైగా రాము

**ధన్వాడ డిసెంబరు 4 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఏం.రాము బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా విఆర్ నుండి బదిలీపై మరికల్ ఎస్సైగా రావడం జరిగింది. ఇంతకుముందు మరికల్ ఎస్‌హెచ్ఓగా ఉన్న మురళి నారాయణపేట విఆర్‌కు బదిలీ అయ్యారు. మరికల్ నూతన ఎస్సైగా ఏం.రాము బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను కలిసి పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ నూతన ఎస్‌హెచ్ఓకి శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా మరికల్ నూతన ఎస్సై రాము మాట్లాడుతూ మరికల్ మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని తెలిపారు. అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ఆర్టీసీలో బస్సుల సంఖ్య పెంచాలని

## సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ధర్నా

**ధన్వాడ, డిసెంబరు 4 ప్రభాతవార్త :** మరికల్ మండల కేంద్రం గల ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రయాణికులతో కలిసి ధర్నా నిర్వహించారుఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు సలీమ్ డివిజన్ నాయకులు వై.చెన్నప్ప, అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య, వై రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రయాణికుల రద్దీతో ఆర్టీసీలో ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీకతంగా ఉన్నాయి. ప్రభుత్వం మూడు వేల బస్సులు అదనంగా ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కానీ 3000 బస్సుల పునరుద్ధరణ రద్దు చేసింది ప్రజలకు తీవ్ర అసౌకర్యాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణ ప్రాంగణాల్లో అసౌకర్యాల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ఉచిత బస్సు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించాలని బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. పివైఎల్ జిల్లా కమిటీ సభ్యుడు తిరుమలేష్,పీకే రాములు ఎంకప్ప మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# శంకర సముద్ర పునరావాస సమస్యలు పరిష్కరిస్తాం

### సంక్రాంతికి రైతు భరోసా

### కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణి

### హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**కొత్తకోట డిసెంబరు 4 ప్రభాతవార్త :** మరో 6 నెలల్లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తూ శంకర సముద్ర రిజర్వాయర్ పునరావాస సమస్యలు పూర్తి చేసి కుడి కాల్వ ద్వారా సాగునీటిని తరలిస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తకోట మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండు చెక్కుల పంపిణి కార్యక్రమానికి అయన ముఖ్యతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాతి పండగ నాటికీ రైతులకు రైతు భరోసా అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్టంలో 25 లక్షలమంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలను రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు, అధికారంలోకి వచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుతున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 10 లక్షల ఆరోగ్యశ్రీ భీమా పెంపు అమలు చేశామన్నారు. అదేవిధంగా రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్‌ను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో ఉన్న ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ అందించడం వల్ల రైతులకు ఎకరాకు దాదాపు పదివేల రూపాయలు రైతులకు లాభం చేకూరిందని తెలిపారు. అనంతరం కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు పిపిఎఫ్ శానిటేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కార్మికులకు శానిటేషన్ కిట్లను అందజేశారు. అదేవిదంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరంలో ఎమ్మెల్యే పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. తదనంతరం కొత్తకోట మున్సిపాలిటీ 9 వవార్డ్ లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో మున్సిపల్ నిధుల నుండి వేయించిన బోరును ఎమ్మెల్యే మోటార్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోగాకు సుకెసిని విశ్వేశ్వర్, వైస్ చైర్మన్ జయమ్మ, కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, ఎంపీడీఓ చెన్నమ్మ, ఎంపీవో సుదర్శన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, బోయోజ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, రావుల కర్నాకర్ రెడ్డి, చర్లపల్లి శేఖర్ రెడ్డి, బాబు, గోకరయ్య, శివ యాదవ్, మిషేక్, సుభాష్,అమ్మపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేస్తున్న ఎమ్మెల్యే

# పోలీసుల సంక్షేమానికి ఐఓసీఎల్ పెట్రోల్ బంకు

మొదటి పేజీ తరువాయి భాగం..

జిల్లా పోలీసు శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కొన్ని వాణిజ్య నిర్మాణాలు చేపట్టి, వచ్చిన ఆదాయంను పోలీసు సంక్షేమానికి అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసరమైన వనరులు, సదుపాయాలను కల్పించడంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ అన్నారు. పెట్రోల్ పంప్ ఏర్పాటుకు కొద్ది రోజుల్లోనే అవసరమైన మంజూరుకు పలు రకాల సమస్యలు ఉన్నప్పటికీ ఎస్పీ ప్రత్యేక చొరవతోనే వేగవంతంగా పోలీసుల సంక్షేమ పెట్రోల్ పంపు అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ అన్నారు. ప్రజలకు, పోలీసు వాహనాలకు నాణ్యమైన పెట్రోలు పోలీసు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు చేయగా, ఎస్పీ చొరవతో త్వరితగతిన రాష్ట్రస్థాయి నుండి అనుమతి లభించిందన్నారు. ఐఓసీఎల్ వారు పోలీసు స్థలంలో అత్యాధునిక సౌకర్యాలతో పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టి, నాణ్యమైన డీజిల్, పెట్రోలును పోలీసు వాహనాలకు, ప్రజలకు అందిస్తూ, తద్వారా వచ్చిన ఆదాయాన్ని పోలీసుల సంక్షేమానికి వినియోగించేందుకు వెసలు బాటు ఉంటుందన్నారు. పోలీసుల సంక్షేమంతో పాటు పోలీసుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని ఇటీవలే పోలీసుల సంక్షేమ ఆసుపత్రిని ప్రారంభించి, పోలీసుల వారి కుటుంబాల ఆరోగ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించిన విషయాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ అనుమతులు తదితర వసతులను ఏర్పాటు చేసేందుకు అదనపు ఎస్పీ భరత్‌కుమార్ కృషి చేశారని, అందుకు ఆయనను ప్రత్యేకంగా ఎస్పీ అభినందించారు. ప్రజలకు నాణ్యమైన ఇంధనాన్ని అందించి ప్రజల మన్నులతో దినదిన అభివృద్ధికి కృషి చేయాలని, పోలీసు సంక్షేమానికి పాటుపడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. అందరి మన్ననలతో పెట్రోల్ పంపు మరింత అభివృద్ధి చెందాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.పెట్రోల్ బంకు నిర్మాణంకు అనుమతులు త్వరితగతిన తీసుకురావడానికి కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఐఓసీఎల్ సికింద్రాబాద్ డీఎం సుదీప్త మిశ్రా మాట్లాడుతూ పోలీసుశాఖకు అన్ని విధాలు సహాయ, సహకారాలను అందించి, అత్యాధునిక సౌకర్యాలతో పెట్రోల్ బంక్ ను తక్కువ వ్యవధిలోనే నిర్మించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషకరమైన విషయమన్నారు. అందుకు కృషి చేసిన పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు పెట్రోల్ పంప్ ప్రారంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఐఓసిఎల్ పెట్రోలు పంపును కలెక్టర్, జిల్లా ఎస్పీ, అధికారులు ప్రారంభించారు. అధునిక క్యాషియర్ గదిని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ప్రారంభించారు. అనంతరం మొదటగా ఎస్పీ అధికారిక వాహనానికి వెయ్యి రూపాయల డీజిల్, కలెక్టర్ అధికారిక వాహనానికి వెయ్యి రూపాయల డీజిల్‌ను తమ తమ సొంత నిధులతో వేయించి పెట్రోల్, డీజిల్ అమ్మకాలను ప్రారంభించారు. ఇండియన్ పోస్టర్లను ప్రారంభించారు. అనంతరం ఇండియన్ ఆయిల్ సంస్థ నుండి కలెక్టర్ ఎస్పీ అదనపు ఎస్పీలకు ప్రత్యేక మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రామేశ్వర్, భరత్ కుమార్, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులు, డీఎస్పీలు, సిఐలు ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్సై

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో బుధవారం రోజు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై, షాపుల ముందల రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 86 ఈ చలెన్స్ నమోదు చేసి రూ.36,000/ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో రహదారులపై షాపుల ముందల రోడ్లపై వాహనాలను నిల్పరాదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని షాపుల యజమానులకు తెలిపారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు. వన్ వే రోడ్డు ఉన్న కానీ, వాహనాలను రాంగ్ రూట్లో, ఆపోజిట్ రూట్లో నడిపిస్తున్నారని అలా వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అలాగే టౌన్ లో సౌండ్ పొల్యూషన్ వచ్చే బైక్ లకు పెద్ద పెద్ద సౌండ్ వచ్చే సైలెన్సర్స్ ని ఉపయోగించి ర్యాష్ గా డ్రైవింగ్ చేయడం జరుగుతుంది అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగితే ఇంట్లో పెద్ద దిక్కు కోల్పోవడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు వాహనాలకు ఇన్సూరెన్స్, తగిన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లను తప్పకుండా కలిగి ఉండాలని ఒక వాహనానికి సంబంధించిన నెంబర్ ప్లేట్ ను ఇంకో వాహనానికి ఉపయోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్ల అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని కోరారు. చిన్న చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని మైనర్లకు వాహనాలను ఇస్తే వాళ్ల తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపితే, మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణదేవ్, మహిళా ట్రైనీ ఎస్సై టి. రేవతి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# 6 గ్యారంటీలు అమలు చేసే వరకు విశ్రమించం

### బీజేవైఎం రాష్ట్ర నాయకులు వెల్లడి

**ఆత్మకూరు డిసెంబరు 4 ప్రభాతవార్త:**రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేసే వరకు విశ్రమించబోమని భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర కమి టీ నాయకులు మనోహర్ గౌడ్ బిజెపి జిల్లా నాయకులు కంబాలపురం గ్రామం తదితరులు వెల్లడించారు బుధవారం రోజు ఆత్మకూరు మండ లంలోని పందెంచర్ల గ్రామంలో బూత్ కమిటీల సమీక్ష సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమ యంలో ప్రజలకు బూటకపు వాగ్దానాలు చేసి దొడ్డిదారిన ముఖ్యమం త్రి పదవి చేపట్టి అధికారం చేపట్టాక ప్రజలకు నరకం చూపిస్తున్నాడని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు.ఆరుగ్యారెంటీలలో కేవలం ఉచితబస్సు ప్రయాణం మాత్రమే కొనసాగుతుందని అందులో కూడా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3000బస్సులను రద్దుచేసి మహిళలను ఇక్కట్లకు గురిచేస్తున్నాడని వారు తీవ్రస్థాయిలో ఆరోపించారు. అధికార అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లుగా వారు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లాలో బూత్ కమిటీల నియామకం కొనసాగుతుందని బూత్ కమిటీల ద్వారానే గ్రామస్థాయిలో పార్టీకి జవసత్వాలు చేకూరుతాయని భావించి బూత్ కమిటీల ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ,బీజేవైఎం జిల్లా నాయకులు అశోక్ ,భూపాల్ యాదవ్ ,గ్రామ నాయకులు యాదగిరి ,వెంకటేష్ ,నీలా రెడ్డి తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రుణమాఫీపై అధికారులపై ఫైర్

### నిండు సభలో రుణమాఫీ కాలేదని ప్రస్థావించిన మహిళ .. టెక్నీకల్ ప్రాబ్లమ్ వల్ల రుణమాఫీ కాలేదన్న అధికారులు

**కొత్తకోట డిసెంబరు 4 ప్రభాతవార్త :** కొత్తకోట తహశీల్దార్ కార్యాలయం దగ్గర ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు. కల్యాణ లక్ష్మిచెక్కులు అందజేస్తున్న సందర్భంలో కొత్తకోట మండలం ఆమడబాకుల గ్రామానికి చెందిన ఓ మహిళా నాకు రుణమాఫీ కాలేదని నిండు సభలో ఎమ్మెల్యే ముందు ప్రస్థావించారు. నాయకులు ఆమెను సర్దిచెప్పే ప్రయత్నం చేసిన ఆమె వినకుండా ఎమ్మెల్యేతో ఆవేదనను చెప్పుకుంది. దింతో ఎమ్మెల్యే నీది ఏ ఊరు, ఎంత ఋణం తీసుకున్నావు ఎందుకు రుణమాఫీ కాలేదు అని ఆమెను అడిగారు. 2 ఎకరాల పొలం ఉంది, 60 వేలు ఋణం తీసుకున్న సారు ఇంత వరకు రుణమాఫీ కాలేదు సీఎం రేవంత్ రెడ్డి అందరికి రుణమాఫీ చేసిన అని చెప్తుండు మరి నాకెందుకు కాలేదని గగ్గోలు పెట్టారు. వెంటనే ఎమ్మెల్యే ఆమెను ఆఫీస్ దగ్గరకు తీసుకెళ్లండి మీటింగ్ అయిపోనక్కా ఎందుకు కాలేదో నేను వచ్చి మాట్లాడుతా అని చెప్పారు. వ్యవసాయ అధికారులతో ఎందుకు ఈమెకు రుణమాఫీ కాలేదని అధికారులను నిలదీశారు. దీనికి వ్యవసాయ అధికారి ఈమెది టెక్నీకల్ ప్రాబ్లమ్ వల్ల ఈమెది రుణమాఫీ కాలేదని ఈమెకు సంబందించిన అన్ని పత్రాలు సరిగ్గానే ఉన్నాయి కానీ టెక్నీకల్ ప్రాబ్లమ్ వల్లనే ఈ సమస్య వచ్చిందని ఎమ్మెల్యే కు వివరించారు. డిఓ కు కూడా ఫిర్యాదు చేసిన ఇది కమిషనర్ లెవల్లో కావాల్సిన అవసరం ఉందని ఇలాంటి సమస్యలు ఉన్నవారు కొందరే ఉన్నారని తెలిపారు. కొత్తకోట మండలంలో రుణమాఫీ కానీ వారు ఎంత మంది ఉన్నారో వారి లిస్ట్ తయారు చేయండి. అవసరమైతే డిఓ, కమిషనర్ దగ్గర నేరుగా నేనే వెళ్లి మాట్లాడుతానని ఎమ్మెల్యే చెప్పారు. ఇది టెక్నీకల్ కారణాల వల్ల నీకు రుణమాఫీ కాలేదు తప్పకుండ నీకు రుణమాఫీ చేయించే బాధ్యత నాది అని ఆమెకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. రుణమాఫీ సంబందించిన సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.



వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన

## ప్రతి హామీని నెరవేరుస్తాం

మొదటి పేజీ తరువాయి భాగం..

200 యూనిట్లలోపు ఉచితంగా విద్యుత్తు అందజేస్తున్నాం ఆయన చెప్పారు. మహిళలకు బస్సులలో ఉచితంగా రవాణ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఉచితంగా సిలిండర్ అందజేస్తున్నామని చెప్పడంతో మహిళలందరూ తమకు అందడం లేదని పెద్ద పెట్టిన నినాదాలు చేశారు. సాంకేతికంగా ఎక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము తెలుసుకొని అందరికీ ఉచితంగా సిలిండర్ అందజేసే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలియజేశారు. గ్రామంలో నిరుపేదలందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన సన్నవర్లకు ప్రభుత్వ నిర్వహించిన ధరతో పాటు బోనస్‌గా క్వింటాల్కు 500 రూపాయలు చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర రావు నరసింహారెడ్డి, డైరెక్టర్ కృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షులు విజయకుమార్,పాల ప్రకాష్,గోనెల శంకర్, సల్కలాపూర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని ఇక ఎవరూ ఆపలేరు

మొదటి పేజీ తరువాయి భాగం..

విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సయ్యద్ సజ్జద్ అహ్మద్, జనరల్ సెక్రెటరీ మహ్మద్ ఇంతియాజ్, అహ్మద్ కాస్మిక్, ప్రిన్సిపాల్ షబ్బీర్ బాషా ఉర్, జిల్లా మైనారిటీ సెల్ నాయకులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలత్వానికి కృంగిపోరాదు

**చిన్న చింతకుంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త:** వికలత్వానికి కృంగిపోకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగినప్పుడే అన్ని రంగాల్లో ముందు ఉంటారని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంఈఓ మురళీకృష్ణ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలోని మండల వనరుల భవనంలో వికలాంగులకు ఆట పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఈడి ప్రసన్న, ఎంఐఎస్ కవిత, సిఆర్పిలు విజయసింహ, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## రూ.2736 ధర పలికిన శ్రీరామగోల్డ్

**దేవరకద్ర,నవంబరు 29 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు బుధవారం రైతులు 12 కింటాళ్ళ శ్రీరామగోల్డ్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2736 ధర పలికింది.అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.అలాగే 193 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2656 ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ.2169 ధర పలికింది.అలగే 4 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి కింటాల్‌కు అత్యధికంగా రూ.5709 ధర పలికింది.అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికింది.42 కింటాళ్ళ ఉల్లిరి రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.4750 ధర పలికింది, అతితక్కువగా రూ.3500ధర పలికినట్లు అధికారులు తెలిపారు.

### ఆదర్శనీయంగా నిలిచిన

## చేగుంట గ్రామ యువకులు

**కృష్ణా, డిసెంబరు 04 ప్రభాతవార్త:** మండలం, చేగుంట గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో, బుధవారం రోజు ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మొత్తం 102 మంది విద్యార్థులకు సంజగౌడ, బసవరాజు గౌడ, హంపన్న గౌడ పోలీస్ పటేల్ కుటుంబం వారు ఉచితంగా విద్యార్థులకు బూట్లు, బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## సైబర్‌నేరాలపై అవగాహన సదస్సు

**దేవరకద్ర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** దేవరకద్రలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారం స్థానిక పోలీసులు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.అలాగే మాదకద్రవ్యాలపై కూడ విద్యార్థులకు అవగాహన కల్పించారు.పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగన్నతో పాటు పోలీస్ సిబ్బంది,కళాశాల ప్రిన్స్‌పాల్,లెక్చరర్లు,ఆయా విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### అటవీ శాఖ ఆధ్వర్యంలో

## ప్రజాపాలన విజయోత్సవాలు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** ప్రజాపాలన విజయోత్సవాలు సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా అటవీ శాఖ వారు ఎక్లాస్‌పూర్ ఎకోపార్క్ నందు ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనదర్శిని, వన్యప్రాణులు, అడవిలో అగ్నిప్రమాదం మరియు అటవీ రక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు ఎక్లాస్పూర్ గ్రామంలో అడవిలో జరిగే అగ్నిప్రమాదాలు మరియు వాటి నివారణ పై కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది నారాయణపేట జిల్లా ఫారెస్ట్ సిబ్బంది రేంజ్ అధికారి పి. వంశీ కృష్ణ, సెక్షన్ అధికారులు పి. పద్మారావు, కె.సత్యనారాయణ,బీట్ అధికారులు యం. నవీన్, మల్లేష్ తోపాటు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**తెలకపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసి కట్టుగా కృషి చేయాలని కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నముద్దునూర్ గ్రామ పంచాయితీ దగ్గర కోనేరు సంస్థ మరియూ హెల్త్ డీపార్ట్మెంట్ అధ్వర్యంలో బాల్య వివాహ విముక్త భారతదేశం" అనే అంశంపై ప్రజలకూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చైల్డ్ ట్రాఫికింగ్, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, చైల్డ్‌మ్యారేజ్, బాల్యవివాహాలు చెస్తేవచ్చే నష్టాల గురించి వివరించారు. 18 సంవత్స రాల లోపు పిల్లలకు వివాహాలు చేయరాదని,21 సంవత్సరాలలోపు మగపిల్లలకు వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని అన్నారు.అందరు గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తప్పని సరిగ్గా తీసుకోవాలని పుట్టిన వెంటనే 21 రోజులలోపు గ్రామ పంచాయితీలో కానీ హస్పిటల్లో కానీ జనన రిజిస్ట్రేషన్ చేసుకొని బర్త్ సర్టిఫికేట్ తీసుకువాలని కోరారు. ఈ కార్యక్రమములో కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, ఏఎన్ఎం పద్మా, ఎంఎల్‌హెచ్‌పి డా. కల్పన, కోనేరు సంస్థ కమ్యూనిటి సోషల్ మొబైలేజర్ రజిత, నిరంజన్, జానకిరామ్, రాణి, మహాదేవమ్మ, బంగారయ్య, నరసింహారెడ్డి, వేమిరెడ్డి, లక్ష్మమ్మ, హెల్త్ అసిస్టెంట్ బాలస్వామి, తది తరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు4 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చు కోవాలని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. బుధవారం నారాయ ణపేట మండలం కొల్లంపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి 18 వ మహా పడిపూజ మహోత్సవం అయ్యప్ప స్వాముల జయజయ ద్వానాల మధ్య, భక్తుల కోలాహలం నడుమ కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న,గోపాల్,కృష్ణ, సుదర్శన్‌రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ,సంతోష్,మధుసుదన్‌రెడ్డి, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**కొత్తకోట డిసెంబరు 4 ప్రభాతవార్త:** వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం కొత్తకోటలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి విఆర్ఏ జేఏసీ సభ్యులు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కు వివరిస్తూ జీఓ నంబర్ 81,85,98 ద్వారా నష్టపోయిన 55 సంవత్సరాల నుండి 61 సంవత్సరాల వయస్సు గల పూర్వ వీఆర్ఏ కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని ఈ విషయాన్నీ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని ఎమ్మెల్యే ను కోరారు. గత ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి మా బతుకులు రోడ్డున పడేసిందని మాకు ప్రజాప్రభుత్వంలో న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. దాదాపు 25 వేల మంది బతు కులు ఆగం అయ్యాయని వివరించారు. అందులో దాదాపు 800 మంది ఉద్యోగ విరమణ పొందు తున్నారని, మరికొందరు ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు లేకుండా తక్కువ సమయంలో ఉద్యోగ విరమణ పొందుతున్నారని అలాంటి వారు జీవనోపాధి కోల్పోతున్నారని చెప్పారు. 5561 సంవత్సరాల పూర్వ వీఆర్ఏల వారి వారసుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. చనిపోయిన విఆర్ఏల వారసులకు కారుణ్య నియామకం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మెడికల్ ఇన్వాలిడెషన్ ఉన్నవీఆర్ఏ వారసులకు, అలాగే 61 సంవత్సరాలపై బడిన వారికీ ఉద్యో గాలు కల్పించాలని కోరారు. జీఓ 81,85,98 ని సవరించి తగు న్యాయం చేయాలనీ ఎమ్మెల్యే ను కోరారు.ఈకార్యక్రమంలో విఆర్ఏలు బాలకృష్ణ, వెంకటేష్, రాములు, కృష్ణయ్య, రమేశ్వరమ్మ, రాములు, నర్సింహ, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ

**కొత్తకోట డిసెంబరు 4 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలంలో బుధవారం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజా చేశారు. ముందుగా వడ్డేవాట గ్రామంలో వడ్డేవాట నుండి సత్యహల్లి వెళ్లే రహదారి బిటి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం వడ్డేవాట తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో పలువురికి కళ్యాణ లక్ష్మి, రైతు భీమా చెక్కులను, డ్రైవర్ యూనియన్ నాయకులకు ఐడెంటి కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగుప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్, సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి శేఖర్‌రెడ్డి, మునగాల కృష్ణ,ముస్తఫా, తరుణ్‌నాయక్, మన్యం పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫర్నిచర్ వితరణ

**అడ్డాకుల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం నాడు ప్రగతి స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి ఏ.జితేందర్ ప్రసాద్ బాబు సూచన మేరకు జీఎం, గట్టుపల్లి రమేష్ బాబు 12 టేబుల్లు 20 కుర్చీల ఫర్నిచర్‌ను బహుకరిం చారు. ఈ సందర్బంగా జీఎం గుట్లపల్లి రమేష్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల శ్రేయాభివృద్ధికి మా కంపెనీ తరఫున కృషి చేస్తామని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. పదో తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో 10/10 జిపిఏ సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాల ని ఆయన కోరారు ప్రగతి స్పిన్నింగ్ మిల్ యాజమాన్యాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శివప్రసాద్, ఆఫీస్ మేనేజర్, తుమ్మల ప్రవీణ,అకౌంట్స్ మేనేజర్, పాఠశాలఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 2 రోజుల్లో ముగియనున్న సమగ్ర సర్వే డాటా ఎంట్రీ నమోదు

**ఇటిక్యాల, డిసెంబరు 4 ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు గ్రామాలలో చేపట్టిన కులగణన, ఆర్థిక సామాజిక ఇంటింటి సమగ్ర సర్వే ను ఎన్యూమరేటర్లు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి నిర్వహించారు. ప్రభుత్వం సర్వే చేసిన వివరా లను ఎన్యూమరేటర్ల కు లాగిన్ ఐడి ఇచ్చి వారు నిర్వహించిన సర్వేను ఆన్లైన్లో నమోదు చేస్తు న్నారని ఉమ్మడి మండలంలో ఇటిక్యాలలో 98, ఎర్రవల్లిలో 94 నమోదు అయిందని మిగిలి పోయిన ఆన్లైన్ నమోదును రెండు రోజుల్లోపు ఎన్యుమరేటర్‌లు పూర్తి చేయనున్నారని ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోహియుద్దీన్ తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు కులగణన ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించేందుకు ముందుగా ఈ నెల 6. 7. 8 తేదీలలో ఇంటింటికి వెళ్లి కుటుంబ యజమాని పేరు మీద ప్రభుత్వం పంపిణీ చేసిన స్టిక్కర్లను ఇళ్లకు అంటించారు. 9వ తేదీ నుండి ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలను ప్రభుత్వం రూపొందించిన సర్వే ప్రొఫార్మా లో 56 అంశాలకు పైగానే సర్వేలో అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అదేవిధంగా ప్రతి ఎన్యూమరేటర్‌లకు కేటాయించిన ఇండ్ల సంఖ్య ప్రకారం వారు ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ఒక్కొక్క ఎన్యూమరేటర్ గ్రామాలలో175 నుండి200 ఇండ్లను సర్వే నిర్వహించారు.

## ఘనంగా పీయూ జాతీయ వ్యవస్థాపక దినోత్సవం

**మహబూబ్‌నగర్, డిసెంబరు 4 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్శిటీ లో జాతీయ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంబిఏ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ ప్రతిష్టాత్మక ప్రోగ్రాం ను ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రొఫెసర్ డి.రిజిస్ట్రార్ చెన్నప్పతో పాటు, ఓఎస్‌డీ డా. డి మధుసూదన్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ డా.ఎన్ చంద్ర కిరణ్, ఐక్యూ ఏసి డైరెక్టర్ డా.నూర్జహాన్, డా.ప్రవీణ, ఎన్ఎస్ ఎస్ కోఆర్డినేటర్, డా. బషీర్ అహ్మద్, ప్రిన్సిపల్ ఎడ్యుకేషన్, డా. ఎం కృష్ణయ్య, వైస్ ప్రిన్సిపాల్ డా. కె.నాగసుధ, హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, డా.ఎస్.ఎన్. అర్జున్‌కుమార్ కన్వీనర్, డా.జావీద్, డా.అరుంధతి, వివిధ విభాగాల అధ్యాపకులు, ఎంబీఏ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 61 ఆహార పదార్థాలు, ఆటలు, ప్రాసెస్ చేయబడిన వస్తువులు, పునఃవిక్రేత వస్తువులను విక్రయించే 20 వేర్వేరు స్టాల్స్‌ను ఉంచారు. 325 కంటే ఎక్కువ మంది విద్యార్థులు స్టాల్స్‌ను సందర్శించారు. స్విట్స్ ఇంజినీరింగ్ కళాశాల, ఆదర్శ్ డిగ్రీ, పిజి కళాశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా అవేజ్ అహ్మద్ ఎన్నిక

**మహబూబ్‌నగర్ డిసెంబరు 4 ప్రభాతవార్త:** గత నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా కేంద్రానికి చెందిన అవేజ్ అహ్మద్ గెలుపొందారు ఈ ఎన్నికల్లో 6 గురు పోటీ పడ్డారు వీరిలో అవేజ్ అహ్మద్‌కు అత్యధికంగా 9621 ఓట్లు పడ్డాయి ఇతని ప్రత్యర్థి మహేష్ యాదవ్ కు 6083 ఓట్లు పడ్డాయి దీంతో అవేజ్ అహ్మద్ 3538 ఓట్ల తేడా తో గెలుపొందారు. అవే జహమ్మద్ కు విభజన కాంగ్రెస్ సభ్యులు నాయకులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా వేణుగౌడ్

**మక్తల్,డిసెంబరు 4 ప్రభాతవార్త:** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడిగా వేణుగౌడ్ గెలుపొందడం జరిగింది.మాగనూరు మండలం నుండి యువజన అధ్యక్షుడిగా గెలుపొందినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇకపై నాపై మరింత బాధ్యత పెరిగిందని తప్పకుండా ప్రజల సమస్యలు తీర్చడానికి తప్పకుండా ముందుంటానని నియోజకవర్గంలోని ప్రతి మండలం లో ఉన్నటువంటి ప్రజలకు మరియు విద్యార్థులకు ముందుండి ప్రతి సమస్యను తీరుస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రజలకు సేవలు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఈ విజయం వెనుక యువకులు ముందుండి నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి మక్తల్ నియోజకవర్గం యువకులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆదినారాయణ

**ఊర్కొండ, డిసెంబరు 04 ప్రభాతవార్త:** ఊర్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గుంజ ఆదినారాయణ 540 ఓట్లతో విజయం సాధించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నన్ను ఆదరించి ఓట్లు వేసి ఊర్కొండ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలిపించినందుకు మండల ప్రజలందలకు, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనందుకు గుంజ ఆదినారాయణను మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు

■ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన వారికే గుర్తింపు లభిస్తుందని, ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని కల్వ కుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ పాలక వర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్య క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఉన్న ఎమ్మెల్యే కల్వకుర్తి అభివృద్ధిని పట్టించుకోలేదని ఎమ్మెల్యే కసిరెడ్డి దుయ్యబట్టారు. రూ.170 కోట్లతో డీ-82 కాలువ భూకేటాయింపుల్లో రైతులకు ఇబ్బందులు పెట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసు కెళ్ళానని, సీఎం వెంటనే స్పందించి కావలసిన నిధులను విడుదల చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేఎల్ఐ కాలువ ద్వారా 35 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో నీళ్లు వచ్చేలా చూడాలని ఆయన మంత్రి జూపల్లి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే నాలుగు నెలల్లో కల్వకుర్తి నియోజక వర్గానికి పూర్తి స్థాయిలకు సాగునీరు ఇచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.గత పాలనలో రైతులను, విద్యార్థులను మోసం చేశా రని ఎమ్మెల్యే కసిరెడ్డి దుయ్యబట్టారు. కల్వకుర్తి మార్కెట్ కమిటీ పాలక వర్గం రైతుల పక్షాన పనిచేయాలని ఆయన సూచించారు. కల్వకుర్తి అభివృద్ధికిరూ.20కోట్ల రూపాయలను మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు.

**సంక్షేమ పాలనకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్:**

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి



సంక్షేమ పాలనకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్ అడ్రస్ అని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచ కుళ్ల రాజేష్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు ప్రజల కు ఇచ్చిన హామీలను పక్కగా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చే హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అని ఎమ్మెల్యే కూచుకున్న రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేస్తుందని ప్రజలసంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముందు కు సాగుతుందని సందర్బంగా పేర్కొన్నారు. నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం పదవులకు వన్నె తెచ్చేలా పని చేసి రైతుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాలన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించాలి

■ నాగర్‌కర్నూల్ జిల్లా నూతన డీఈఓ ఎ.రమేష్ కుమార్

**కల్వకుర్తి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ఈ విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా నూతన డీఈఓ ఎ.రమేష్ కుమార్ అన్నారు.నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు తీసుకున్న తొలిరోజు బుధవారం కల్వకుర్తి పట్టణం లోని ప్రభుత్వఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.10వ తరగతి సిలబస్,ఫలితాలపెంపు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు,విద్యార్థుల హాజరుతదితర వాటిపై ఉపాధ్యాయుల కు సలహాలు,సూచనలు ఇచ్చారు.పాఠశాల వసతులు తదితర వివ రాలపై ఉపాధ్యాయులతో సమీక్షించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అర్థవంతంగా విద్యాబోధన చేసి 100శాతం ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల తరగతిగదిలో గణిత సబ్జెక్ట్‌లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, గణిత సబ్జెక్టునుడిఇఓ బోధించారు. గణితంలో పలువురు



పాఠశాలలో రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

విద్యార్థుల సందేహాలను డీఈఓ నివృత్తి చేశారు. జిల్లాలో ఎవరైనా ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించ కుండా, పాఠశాలలకు అనధికారికంగా విధులకు దుమ్మాకొడితే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. డీఈఓ వెంట ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు,కల్వకుర్తి ఎంఈఓ శంకర్‌నాయక్, కార్యాల య పర్యవేక్షకులు నాగేందర్ కుమార్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

# విద్యార్థుల బాగోగులపై చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

■ గురుకులాల బాటలో భాగంగా పరిశీలించిన బిఆర్ఎస్వి నాయకుల బృందం

**ఇటిక్యాల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలలు కస్తూర్బా గాంధీ పాఠశాల, బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రభుత్వ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో వసతులు లేవని నాణ్యమైన భోజనమందడం లేదని విద్యార్థుల అందాల్సిన బూట్లు, పుస్తకాలు వంటివి సక్రమంగా అందడం లేదని బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గద్దం భరత్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో మూడవ రోజు గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఆలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలంలోని మైనార్టీ రెసిడెన్షియల్ గురుకుల స్కూల్. కళాశాల ఎస్సి హాస్టల్‌ను అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర గురుకుల స్కూల్, కాలేజి, పుల్లూరు మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల గురుకుల స్కూల్, కాలేజి, కలుగొట్ల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంసందర్శించి సమస్యలను జిల్లా బిఆర్.ఎస్వి కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గద్దం భరత్ సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఉండవెల్లి మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాల లో విద్యార్థులకు అనేక సమస్యలు ఉన్నాయని ఉండవెల్లి ఎస్సి హాస్టల్ లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నదని,మరుగుదొడ్లు సరిగా లేవని తెలిపారు. అలాగే అలంపూర్ చౌరస్తాలోని మహాత్మజ్యోతి



గురుకులాలలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న బిఆర్ఎస్వి నాయకుల బృందం

రావుపూలే బాలుర గురుకుల స్కూల్, కాలేజ్ విద్యార్థులకు ప్రభుత్వం ఇంకా షూస్,దుప్పట్లను పంపిణి చేయలేదని విద్యార్థులు మా దృష్టికి తెచ్చారని పుల్లూరులోని మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకులస్కూల్, కాలేజ్‌విద్యార్థులకు ప్రభుత్వం ఇంతవరకు షూస్ ఇవ్వలేదనీ కలుగొట్ల కెజిబివి పాఠశాలకు ప్రహరీగోడ లేకపోవడంతో విద్యార్థులు ఆడుకొనే సమయంలో బయటినుండి పాములు వస్తున్నాయని,ప్రభుత్వం వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని, ఇంకా పలు సమస్యలను విద్యార్థులు మా దృష్టికి తెచ్చారని ప్రభుత్వం విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గద్దం భరత్ బాబు, బీఆర్ఎస్వీ అయిజ మండల అధ్యక్షులు మత్తలి,మాజీ అధ్యక్షులు వీరేష్, రాజు పాల్గొన్నారు.

# మనిషి దైనందిన జీవితంలో ఆరోగ్యాన్ని కోల్పోతున్నాడు

ఆచార్య శివానంద గురూజీ

**గద్వాల డిసెంబరు4 ప్రభాతవార్త:** నేటి దైనందిన జీవి తంలో మనిషి ఉరుకులు, పరుగులు పెడుతూ కోటానుకోట్లు సంపాదిస్తున్నాడు కానీ,అతను తన ఆరోగ్యాన్ని మాత్రం పదిలంగా పోగొట్టుకుంటున్నాడని ఆచార్య శివానంద్ గురూజీ ఆవేదన వ్యక్తం చేశారు. మనిషికి తాను, తన జీవితంలో ఎంత సంపాదించినా అది మిగలగ పోగా, మళ్లి హాస్పిటల్ కి ఖర్చు పెట్టి తన ఆరోగ్యం బాగు చేసుకోవడానికి సర్వనాశనం అవుతున్నాడు అన్నారు. కావున ఇలాంటి మంచి ప్రోగ్రామ్స్ అటెండ్ అయ్యితే మంచిది నేర్చుకో వచ్చన్నారు. మనిషి కి మానసిక ప్రశాంతత అనేది చాల అవసరం అన్నారు. సంపాదించింది కూడా కొందరు అనారోగ్యం వల్ల తిన లేకపోతున్నారన్నారు. మనము ఆరోగ్యంగా ఉండి మన భావిత రాలకి మంచి సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఎదగాలన్నారు. యోగాక్లాసులో మనము మనకే కాదు,మనం పది మందికి మోటివేట్ చేసి ఇప్పిస్తే మనకు మేలు కలుగు తుందన్నారు.ప్రతి మనిషి తన మనసును పరి శుద్ధంగా ఉంచుకోవాలన్నారు.మనసు కి సంబంధించిన యోగా క్లాసులు గురువుల దగ్గర వినాలని గురూజీ సూచించారు. ఎక్సలెంట్ క్లాస్ ఇది ప్రతి మన వంతుగా మనము ఈ సమాజానికి మేలు చేసిన వాళ్ళం అవుతాం అన్నారు. యోగ విద్యను సమాజానికి తనవంతుగా, శివానంద గురూజీ గద్వాల్ ప్రజలకు



మాట్లాడుతున్న డాక్టర్ నర్మదారెడ్డి, ఆచార్య శివానంద గురూజీ

అందిస్తున్నందుకు మేమురుణపడి ఉన్నాము శిష్యులు డాక్టర్ నర్మదారెడ్డి, పద్మజారెడ్డి, మాదవి, సంధ్యా రెడ్డి, గంగాధర్‌గౌడ్, పెద్దపల్లి అజయ్,రవి,రాజు,శ్రీహరి, వెంకట్‌రాములు,రాముడు, స్వామి, అరుణలు అన్నారు.ఏమీ ఆశించకుండా తన జీవితాన్ని ఆచార్య శివానంద గురూజీసమాజం కోసం అంకితంచేస్తున్నారని నరేందర్, శివ,మాకం బాలరాజు,బీమపల్లి అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 350మంది శిష్యులు పాల్గొన్నారు.గద్వాలలో కొత్త సంవత్సరం లో నిత్యయోగ సెంటర్‌ప్రారంభిస్తున్నట్లు ఆచార్య శివానంద గురూజీ తెలిపారు. అమృత ఆహారం, వివిధ రకాల కూరగాయలు, పండ్ల రసాలు సరసమైనధరకు లభిస్తాయని తెలిపారు. ఈ సదవ కాశాన్ని గద్వాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలలోనే వరిని అమ్ముకోవాలి

**ఇటిక్యాల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన వరిని అమ్ముకోవాలని నిబంధనల ప్రకారం వరిని ఆరబెట్టి కేంద్రానికి తెచ్చుకోవాలని ప్రభుత్వం క్వింటాల్‌కు మద్దతు ధర 2320 చెల్లిస్తుందని అలాగే అదనంగా రూ. 500 బోనస్ కూడా రైతులకు చెల్లిస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివా సులు. పుటాన్‌దొడ్డి సహకార సంఘంచైర్మన్ రంగారెడ్డి రైతులకు వివరించారు. బుధవారం మండలపరిధిలోని పుటాందొడ్డి సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో యాక్తాపురం. మునగాల గ్రామాలలో వ్యవసాయ అధికారులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రవి



మునగాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. సహకార సంఘం సొసైటీ చైర్మన్ రంగారెడ్డి

కుమార్,ఆగ్రామాల ఏఈఓలు, కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, చంద్రహాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సూర్యకాంతరెడ్డి, మాజీ సర్పంచ్ రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలనను గాలి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**మక్తల్, డిసెంబరు4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయలేకపోయిందని, పాలనను గాలికి వదిలేసి ప్రచార ఆర్భాటాలకే పరిమితమైందని బిజెపి క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలను నిరసిస్తూ బుధవారం బిజెపి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌గారు, ప్రోగ్రాం కన్వీనర్ జి.ప్రసన్న బలరాంరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి, శంకరోల్ల రవికుమార్, ఓబులాపూర్ నారాయణ,విద్యాసాగర్,రామాధవ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, కనకరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి

**మక్తల్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కుల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో కృషి చేస్తామని, జర్నలిస్టులకు న్యాయంగా రావలసిన హక్కులను సాధించి తీరుతామని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ అన్నారు.మక్తల్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టియుడబ్ల్యూజే (ఐజేయు)జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కే.నారాయణరెడ్డి,జిల్లా ప్రధానకార్యదర్శి వల్లంపల్లి శివశంకర్, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు గణప, జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం రోశయ్య వర్ధంతి

**తెలకపల్లి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మండల క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరంక్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసులు మహిళ శ్రీదేవికి కుట్టు మిషన్ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు క్లాస్మేట్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో కాడెద్దు మృతి

**మక్తల్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద గల తీగలు తగిలి కాడెద్దు మృతి చెందిన ఘటన మక్తల్ మండలంలోని జక్లేర్ శివారులో బుధవారం జరిగింది. ఊట్కూరు మండలం పులిమామిడి గ్రామానికి చెందిన రైతు కృష్ణయ్య జక్లేర్ శివారులోని తన పొలం వద్ద ఎప్పటిలాగే ఎద్దులను మేత మేపుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన కాడెద్దు విలువ దాదాపు రూ.60వేలుఉంటుందని, ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని బాధిత రైతు కృష్ణయ్య కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**వెల్దండ, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మండలం పరిధిలోని కేస్లీ తాండ గ్రామపంచాయతీ మూడు మిద్దెల తాండకు చెందిన ఇస్లావత్ గోపాల్ మృతి చెందారు. గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్‌నాయక్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ రూ.3000 పాయలు మృతుని కుటుంబానికి గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భీమ్లా నాయక్, లక్ష్మణ్ నాయక్,శ్రీనునాయక్, శంకర్‌నాయక్, శ్రీనునాయక్, లక్ష్మణ్ నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వేముల విక్రం తేజ్‌గౌడ్

**కోయిలకొండ, డిసెంబరు4 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండకు చెందిన వేముల విక్రం తేజ్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. పోటా పోటీగా కొనసాగిన ఈ ఎన్నికల్లో విక్రమ్ తేజ్ గౌడ్ గెలుపొందడం జరిగింది. గత మూడు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలకు యువకులు పోటీపడ్డారు చివరకు మండలం లోని యువతి యువకులు విక్రమ్ తేజ్ గౌడును గెలిపించారు. నాపై అభిమానంతో నన్ను గెలిపించిన యువతి యువకులకు ఎప్పటికీ రుణపడి ఉంటాను అన్నారు. మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గెలుపొందిన విక్రమ్ తేజ్ గౌడ్ ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డికి, నారాయణపేట జిల్లా డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చదువుకోవాలి

**మాగనూరు,డిసెంబరు4 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యాలయంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నిర్వహించిన అవగాహన సదస్సులో భాగంగా, చైల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సింహులు పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు స్వేచ్చ, అభివృద్ధి బాలల హక్కుల సంరక్షణ అర్థం అని నారాయణపేట్‌లో బాలరక్షక్ భవన్ వుంది. ఈ భవన్‌లో బాలలకు ఎలాంటి సమస్యలు ఉన్న ఇరువై నాలుగు గంటలు అందుబాటులో చైల్డ్ హెల్ప్ లైన్ (1098) సిబ్బంది అందుబాటులో ఉంటారని 24 గంటలు ఏ సమయంలో నైనకాల్ చేసిన వెంటనే సమస్యలో ఉన్న బాలలకు రక్షణ,సంరక్షణ కల్పిస్తారమని.ప్రతి ఒక్కరు చదువు కు దూరం కాకూడదని బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండే టట్టు చూసే బాధ్యత మన అందరిది. బాల్య వివాహాలు చేసు కుంటే బాలికల జీవితం అంధకారంలోకి నెటి వేయబడుతుం దని బాల్య వివాహాలు చేసుకోకూడదని పిల్లలకి సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ (1098) ఉపయోగించే విధానం,ఉమెన్ అండ్‌చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పిల్లలకుకల్పించు సదుపాయాలు గురించి వివరించారు లీగల్ ఆఫీసర్ కవిత మాట్లాడుతూ లవ్ అండ్ అట్రాక్షన్‌కు లోను కాకూడదని,దీనివల్ల జీవితం అంధ కారం లోకి నెట్టివేయబడుతుందని,మంచి ఆలోచనలతో మంచి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. పిల్లలకు ఫోక్సో చట్టం గురించి వివరించారు. ప్రతి ఒక్కరు చదువుకోవాలని చదువుకు దూరం కాకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో కళావతి వెంకట్‌రాములు, సంధ్య, స్పందన, విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## నాటక కళను కాపాడుకోవాలి

సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్

**పెబ్బేరు డిసెంబరు 4 ప్రభాతవార్త :** రంగస్థల నాటక కళలను కాపాడుకోవాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్‌గౌడ్ అన్నారు. తెలంగాణ నాటక సమాజాల సమైఖ్య వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎన్నికైన యల్. ఉమామహేశ్ ను సాహితీ కళా వేదిక ద్వారా ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఒకనాడు రంగస్థల కళలకు చాలా ఆదరణ ఉండేదని నేడు సినిమా,టి.విల రాకతో మరుగున పడిపోయే స్థితికి చేరుకోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగస్థల నటుడిగా ఉమామహేశ్ గత యాభై ఏళ్లుగా తన వంతు కృషి చేస్తున్నారని,జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడంశుభ పరిణామమని కొనియాడారు.శాలువా పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈనాటి కార్యక్రమంలో వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,కళాకారులు సర్వారెడ్డి సితార వెంకటేశ్వర్లు,బాల్ రాం,విజయ్,వెంకటయ్య,మోలాజి రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఆశ వర్కర్ల ధర్నా

**నారాయణపేట టౌన్, డిసెంబరు4 ప్రభాతవార్త :** ఆశా వర్కర్ల రెండు సంవత్సరాల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ పార్కు వద్ద సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షుడు వెంకట్ రామ్ రెడ్డి, కార్యదర్శి బలరాం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలమణి, గౌరమ్మ, సిఐటియు జిల్లా నాయకులు జోషి, గోవిందరాజ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

■ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 4 ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి డేటా ఎంట్రీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియపై ఎంపీడీఓలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారం లను ఆన్లైన్ డేటా ఎంట్రీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, నాణ్యతగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. ప్రతిరోజు డేటా ఎంట్రీ టార్గెట్ ను పూర్తి చేయాలన్నారు. ఫారమ్స్ ను చాలా జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు. మున్సిపాలిటీలలో కూడా డేటాఎంట్రీ ప్రక్రియ ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఇంకా ఏవైనా ఎన్యుమరేషన్ బ్లాక్ లల్లో ఇండ్లు సర్వే కాకుండా మిగిలిపోయి ఉంటే వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. సమగ్ర ఇంటింటి సర్వేలో ప్రతి ఒక్క ఇల్లు కవర్ కావాలని, ఏ ఒక్క ఇల్లు కూడా సర్వే కాకుండా మిగిలిపోకూడదని ఆదేశించారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, సిపిఓ భూపాల్ రెడ్డి, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ పోటీల్లో జిల్లాకు పేరు తీసుకురావాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** సీఎం కప్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా రెవెన్యూ అదరపు కలెక్టర్ బేన్ షాలమ్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని విసి హాల్లో రెవెన్యూ కలెక్టర్ అధ్యక్షతన సీఎం కప్ కి సంబందించిన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రెవెన్యూ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉన్న క్రీడాకారులు, యువతను ప్రోత్సాహించడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారని, వాటిని ఉపయోగించుకుని గ్రామ పంచాయతీ, మండల, జిల్లాలో రాణించి, రాష్ట్రస్థాయిలో పాల్గొని నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు. జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటిసర్వే డాటా ఎంట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని బేన్ షాలమ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతి, మండల్ లెవల్ లో ఆరు క్యాటగిరిలలో క్రీడా పోటీలు నిర్వహిస్తారని, జిల్లా లెవెల్లో 20 క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 36 క్రీడ అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని, ఈ నెల 7,8 తేదీలలో గ్రామీణ ప్రాంతాలలో 10 నుండి 12 వరకు మండల స్థాయిలో 16, 21న జిల్లా స్థాయి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు అందరు కూడా సీఎం కప్ కి సంబందించిన ఆన్ లైన్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనీ చేయించుకున్న వాళ్ళు మాత్రమే పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచందర్, డిఆర్డిఓ మొగులప్ప,జెడ్పి సీఈవో జ్యోతి, డిఈఓ గోవిందరాజులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల డిసెంబరు 4 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం వెనుక భాగంలో ఫారెస్ట్ రేంజ్ నూతన భవనాన్ని ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథి హాజరయ్యారు. ఫారెస్ట్ రేంజ్ నూతన భవనానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఫారెస్ట్ ఆఫీసర్ ఆవరణంలోని ఎమ్మెల్యే మొక్కలు నాటడం జరిగింది. ఎమ్మెల్యే ఫారెస్ట్ అధికారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప,ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ చైర్మన్ లు గడ్డం కృష్ణారెడ్డి, జి వేణుగోపాల, రమేష్ నాయుడు, సత్యా రెడ్డి మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి,నాగిరెడ్డి, దౌలు ,నరహరి గౌడ్, పూడూరు కృష్ణ, శ్రీను, రామకృష్ణ శెట్టి నాయకులు గోవిందు, ధర్మ నాయుడు, పూడూరు శ్యామ్, నాగేంద్ర యాదవ్ ,గంట రమేష్, గాంధీ, ప్రవీణ్, ఫారెస్ట్ అధికారులు మన్యం, కీర్తి, శ్వేత, ఖలీల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గనైజర్ల దోపిడీలను అరికట్టాలి

■ ఎన్‌హెచ్‌పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్

**గద్వాల డిసెంబరు 4 ప్రభాతవార్త:** జిల్లాలో సీడ్ పత్తి ఆర్గనైజర్ల మోసాలను అరికట్టి రైతులకు న్యాయం చేకూర్చాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. షీడ్ ఆర్గనేజర్ల మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, రైతులకు జరిగే మోసాలను, సమస్యలనుపరిష్కరించాలన్నారు. ఆర్గనైజర్ల నుండి షీడ్ పత్తి రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని,మోసాలను అరికట్టి, రైతులకు త్రైపాక్షిక ఒప్పందం చేయాలని నడిగడ్డ రంజిత్ కుమార్ అన్నారు. బుదవారం జిల్లా కలెక్టర్ బిఎం. సంతోష్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ...జోగులాంబ గద్వాల జిల్లాలో 40 వేల మందికి పైగా సీడ్ పత్తి రైతులు విత్తనపత్తిని సాగు చేస్తున్నారని, ఆయా కంపెనీలు ఫౌండేషన్ సీడును నేరుగా రైతులకు ఇవ్వకుండా ఆర్గనైజర్ల ద్వారా అందజేసి రైతులను నిండా ముంచి వేస్తున్నారని, కంపెనీ, రైతులకు మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు రైతులను అనేక దోపిడీలతో మోసానికి గురి చేస్తున్నారని తెలిపారు. రైతులకు వడ్డీల రూపంలో, అలాగే తూకం , రేట్లలో దోపిడీ చేయడమే కాక డిసెంబర్ నెలలో పండించిన విత్తన దూదిని రైతులు వారి ఆర్గనైజర్ల ద్వారా కంపెనీలకు అందించగా మూడు నెలలలోపు జిటీటీ ఫలితాలు తెలిపి పేమెంట్ ఇచ్చినా ఆర్గనైజర్లు మాత్రం ఆరు నెలల వరకు పేమెంట్ ఇవ్వకుండగా దోపిడీ చేస్తున్నారని, రైతు పండించిన విత్తనాలను ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయినట్లు మోసం చేస్తూ వస్తున్నారని అన్నారు. రైతు పండించిన విత్తనాలకు జన్నింగ్ చార్జీలు కంపెనీలు చెల్లిస్తున్నా, సీడ్ ఆర్గనైజర్లు మాత్రం పెద్ద ఎత్తున విత్తన పత్తికి జిన్నింగ్ చార్జీలను వసూలు చేయడమే కాక రైతుల నుంచి ఇన్సూరెన్స్ వసూలు చేస్తున్నారని తెలిపారు. గతంలో జిఓటి ఫలితాలకై శాంపిల్ ను ఆయా కంపెనీలు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించేవారని, ఫలితాలు వచ్చేవరకు గోడౌన్ లో నిలువ చేసేవారని, గతం మాదిరిగానే శాంపుల్ తీయాలని డిమాండ్ చేశారు.కంపెనీలు మధ్యవర్తుల మధ్య త్రైపాక్షిక ఒప్పందం ఏర్పాటు చేసి, ఏప్రిల్ నెలలోపు రైతులకు పేమెంట్ చేయాలని, రైతుల ఎదుటనే దూదిని తూకం వేసి దూది రేటును పట్టికలో ప్రదర్శించాలని, విత్తన ప్యాకెట్ పై రేటును పెంచాలని వెంటనే ఈ డిమాండ్లపై ఆర్గనైజర్లు కంపెనీ ప్రతినిధులు రైతులతో త్వరలోనే సమావేశపర్చి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,నాయకులు వెంకట్రాములు,భూపతి, లక్ష్మన్న,గోపాల్,ఆశన్న,పెద్ద దొడ్డేన్న, చిన్న రాముడు, ప్రేమ్ రాజ్, కృష్ణ సర్వేశ్ రమేష్, అమరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల కార్మికులకు ఉజ్వల భవిషత్‌ను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**గద్వాల డిసెంబరు4 ప్రభాతవార్త :** బాల కార్మికులను అరికట్టి వారికి ఉజ్వల భవిష్యత్తును అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు.ఈ సందర్బంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి మాట్లాడుతూ, బాల కార్మికులను నిర్మూలించేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఇటీవల ఓ అనాథ బాలికను గుర్తించడం జరిగిందని తెలిపారు. బాలిక భయంకరమైన, దయనీయా పరిస్థితిలో శ్రమ చేస్తూ జీవనం కొనసాగించిందని తెలిపారు. ఈ బాలికను ఒక ప్రైవేట్ పనివారి దగ్గర గుర్తించిన తరువాత, వెంటనే చర్యలు తీసుకొని, ఆమెను డెఫ్ అండ్ డమ్ హాస్టల్ లో చేర్పించి ఆమెకు ఖ్యాతి అనే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహంలో చేర్పించి 15 రోజుల పాటు అక్కడ ఆమెను ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవడం వల్ల ప్రస్తుతం ఆమె మాట్లాడటం, చదవటం మొదలు పెట్టిందని తెలిపారు. మీ ప్రాంతంలో ఇలాంటి బాలికలు ఉంటే,వారిని గుర్తించి మానవత దృక్పథంతో వారికి సహాయం అందించాలని సూచించారు. ఈ తరహా పిల్లలకు అవసరమైన సహాయం చేయడం ద్వారా, మనం వారి జీవితాన్ని మెరుగు పరిచిన వాళ్ళము అవతారన్నారు. ఇలాంటి పిల్లలు మీ పరిసరాల్లో కనిపిస్తే, వెంటనే మాకు సమాచారం అందించినట్లయితే మనం కలసి వారికి సహాయం చేయగలిగితే, ఇది సమాజానికి ఒక గొప్ప సేవ అవుతుందనీ తెలిపారు.

## గద్వాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

సీఎం రేవంత్‌రెడ్డికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వినతి



**గద్వాల డిసెంబరు4 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో సీఎం క్యాంపు కార్యాలయం నందు సీఎం రేవంత్ రెడ్డిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి గద్వాల నియోజక వర్గంలోని పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు ఇవ్వాలని సీఎం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రధానంగా నెట్టెంపాడు గ్రామానికి సంబంధించిన షిఫ్ట్ చార్జీలను త్వరగా విడుదల చేయాలని కోరారు. గ్రామంలోని కొంత మందికి షిఫ్ట్ చార్జీలు రాలేదని,వారికి త్వరగా షిప్పింగ్ చార్జి విడుదల చేసి అన్ని వసతులతో కూడిన ఆర్ అండ్‌ఆర్ సెంటర్‌ను ఏర్పాటు కు నిధులు ఇవ్వాలని కోరారు. గృహమును నిర్మించు కునే విధంగా ప్రభుత్వం నుండి రావాల్సి న నిధులను త్వరగా విడుదల చేయాలని సీఎంని కోరడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఏపిలోని కర్నూల్, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ వైద్యం చేయించుకున్న వారికి సిఎం సహాయనిధి వర్తింప చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ఆసుపత్రిలో ఆధునికమైన టెక్నాలజీ తో అన్ని రకాల వసతులను కల్పించాలని, మెడికల్ కాలేజీలో కూడా అన్ని సౌకర్యాలు, సదుపాయలు కల్పించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి

**- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** రుణాల పంపిణీలో ఆయా రంగాలకు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.బుధవారం సమీకృతజిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణు వర్ధన్‌రెడ్డి,జిల్లాలోని బ్యాంకర్లు,సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గత జూన్,సెప్టెంబర్,త్రైమాసికంలో జిల్లా పనితీరును సమీక్షించ డానికి సమావేశం నిర్వహించారు. 2024-25కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బాదావత్‌సంతోష్,మాట్లాడుతూ బ్యాంకర్లుఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ 100 శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, డిఆర్డిఏ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీచేయాలని,సబ్సిడీ రుణాలపంపిణీలో జాప్యం చేయవద్దని జిల్లాకలెక్టర్ సూచించారు.వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటుస్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు.గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకుయూనిట్ల స్థాపన కోసంరుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవచూపాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ దేవసహాయం,డిఆర్‌డిఎ పిడిచిన్నఓబు లేసు, డిపిఓ రామ్మోహన్,ఎస్సీ సంక్షేమ అధికారి రాంలాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారిఖాజా నజీమ్ అలీ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు మెప్మా, డీఐసీ, కేవీఐసీ, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలు ఎప్పుడు?

■ గ్యారంటీలు అమలయ్యే వరకు కాంగ్రెస్‌ను వదిలిపెట్టం

■ బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు నాగురావు నామాజీ



మాట్లాడుతున్న నాగురావు నామాజీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 4 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా హామీలు అమలు చేయలేదని బిజెపి క్రమశిక్షణ కమిటీ సభ్యుడు నాకు రావు నామాజీ విమర్శించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన హామీలు అమలు చేయనందుకుగాను నిరసనగా బుదవారం పాలమూరు జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపిరాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు నాగురవు నామాజీ పాల్గొని మాట్లాడారు. 6 గ్యారంటీలు, 66అబద్ధాలు చెప్పిండు. సిఎం రేవంత్‌రెడ్డి అని చెప్పారు దీనిపై భారతీయ జనతా పార్టీ ప్రజా కోర్టులో చార్జ్ షీటు వేశాం..ఈ చార్జి షీటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన ఆరు గ్యారంటీల్లో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తిగా అమలు చేయలేదని, మహిళలకు నెలకు రూ. 2500 ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. జాబ్ క్యాలెండర్ ఎక్కడపోయిందని, యువతకు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు. వృద్దులు,వితంతువులు ఒంటరి మహిళలకు ఇచ్చే రెండు వేల పెన్షన్ రూ.4 వేలకు పెంచి ఇస్తానని మోసం చేసిందని, వికలాంగులకు ఇచ్చే రూ. 3000 వేల పింఛన్ రూ.6000 వేలు ఇస్తానని వారిని మోసం చేసిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పేదలకు రేషన్ దుకాణం ద్వారా ఉచితంగా బియ్యం ఇవ్వడం జరుగుతుందని, రైతు బంధు రూ.15 వేలు ఇస్తానని సంవత్సరం గడుస్తున్న రైతు బంధు ఊసే లేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 తారీకు సోనియా గాంధీ పుట్టినరోజున ప్రతి రైతు ఖాతాలో జమ చేస్తానని చెప్పి...ఒక్క సంవత్సరం పూర్తి అయిన రైతులకు ఇంకా రుణమాఫీ పూర్తిగా అమలుకాలేదని వివరించారు. మోసపూరిత వాగ్దానాలు ప్రభుత్వ వైఫల్యాలను భారతీయ జనతా పార్టీ ప్రజలతరఫున నిలబడి అమలు చేసేంతవరకు పోరాడుతుందని స్పష్టం చేశారు. రేవంత్‌తో డిబేటుకు మోడీ కాదు మా మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌అంజయ్య చాలన్నారు.దమ్ముంటే పాలమూరు నడిబొడ్డున ఉన్న గడియారం చౌరస్తాకు రావాలని, పాలమూరుకు ఎం చేశావో తమ ప్రభుత్వం ఏమిచ్చింది చెబుతామన్నారు.గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలు పడితే వాటిని పూడ్చేందుకు గుణంగా నిధులు ఇవ్వలేకపోతున్న రేవంత్‌రెడ్డి మోడీ మీద సవాల్ విసరడమా అంటూ దుయ్య బట్టారు. ఖబర్దార్ సీఎం రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ ఏ రోజు టిఆర్ఎస్ తో కానీ ఇంకే పార్టీతో గాని కుమ్మక్కు రాజకీయాలు చేయలేదని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌పార్టీ కదా బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని పొత్తులో భాగంగా పాలమూరు ఎంపీ సీట్లు కేసిఆర్ కు కట్టబెట్టిందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తే బాగుంటుంది లేదంటే కెసిఆర్ కు పట్టిన గతే నీకు పడుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కే.రాములు,నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణవర్ధన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మెట్టుకాడి శ్రీనివాసులు, నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధి నర్సన్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి,బుచ్చిరెడ్డి,అచ్చుగట్ల అంజయ్య,రామాంజనేయులు, సతీష్‌కుమార్, జాజం సుబ్రమణ్యం, యాదయ్య, నారాయణయాదవ్,సంపత్‌కుమార్,రఘురాంగౌడ్, వెంకటయ్య, రాజుగౌడ్, బొంగుగంగన్న, దేశంమహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయం

■ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన 100 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిన్నటికి సరిగ్గాసంవత్సరం కాలం పూర్తి చేసుకుందని, ఈ సంవత్సర కాలంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందిస్తున్నామని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపకుండా ప్రజలకు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కౌన్సిలర్లు ఖాజా పాషా, తిరుమల వెంకటేష్, రాషెద్, మోసిన్, జాజి మొగ్గ నర్సింహులు, లతశ్రీ లక్ష్మణ్‌నాయక్, మునీర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, బుద్దారం సుధాకర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి,నవనీత, వెంకటయ్య, బొట్టు శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, ఫయాజ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఇమ్రాన్, ఎన్ఎస్‌యుఐ నవాజ్, మోయిజ్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదు

**వనపర్తి క్రైమ్ డిసెంబరు4 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు బుధవారంవనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో బిజెపి జిల్లా పార్టీ ఆదేశానుసారం గ్రామంలోని మూడు పోలింగ్ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా చిన్న నరసింహ వారాల రాఘవేందర్ పోలిముని శివలను ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆచరణకు సాధ్యం కానీ ఆరు మోసాలు అరవై ఆరుఅబద్ధాలు పేరిటఅధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని గత పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో అరవై మూడు వేల ఓట్లు సాధించడం కాంగ్రెస్ పార్టీకి బీజేపీయే సరైన ప్రత్యామ్నాయం అని ప్రజలు గుర్తించారని ఆ దిశగా వనపర్తి నియోజక వర్గంలో రాష్ట్రంలోని మొదటి 10 స్థానాలలో నిలిచి 32 వేల సభ్యత్వాలు చేయడం జరిగిందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ జెండాప్రతి ఊరి గ్రామపంచాయతీపై ఎగిరే విధంగా కార్యకర్తలతో కృషి చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బిజెపిజిల్లా ఉపాధ్యక్షుడు రామన్న, వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికారులు వనపర్తి మండలం ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు, రాజశేఖర్, ఎల్లాస్వామి, రామకృష్ణ, శివ, డాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## వనదర్శిని.. స్నేక్ షో

**ఉత్సాహంగా ప్రజా పాలన విజయోత్సవాలు**



స్నేక్ షో నిర్వహిస్తున్న సదాశివయ్య

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు4 ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం అటవీ శాఖ ఆద్వర్యం లో మహబూబ్ నగర్ పట్టణం మయూరి ఎకో పార్క్ లో వనదర్శిని కార్యక్రమం, స్నేక్ షో నిర్వహించారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,వన్య.ప్రాణుల సంరక్షణ విషయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం అభినందించారు. జిల్లాలో పర్యాటక ప్రదేశాలు సందర్శించి విజ్ఞానం పెంపొందించు కోవాలని,జిల్లాలో పాఠశాలల్లో యువ టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బి.ఆర్.ఆర్.డిగ్రీ, పి.జి.కళాశాల జడ్చర్ల వృక్ష శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.సదా శివయ్యస్నేక్ షో నిర్వహించారు. ముఖ్యంగా పాములు ఎన్ని రకాలు, విషసర్పాలు, విష రహిత సర్పాలు, వాటి ఆహారం, పాము కాటు వేస్తే లక్షణాలు,పాములతో పర్యావరణ సమతుల్యత వంటి అంశాలపై అవగాహన కలిగించి పాములతో లైవ్‌షో నిర్వహించి అవగాహన కలిగించారు. విద్యార్థులు స్నేక్‌షో చాలా ఆసక్తిగా గమనించి పాములు పట్ల చాలా విషయాలు,సందేహాలు నివృత్తి చేసుకున్నారు.ఈకార్యక్రమంలో డి.ఎఫ్.ఓ సత్య నారాయణ,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అటవీ అధికారి రాం మోహన్, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రాలు పాల్గొన్నారు. ఎనుగొండ, అప్పనపల్లి,బోయపల్లి, రెడ్‌క్రాస్ సన్నిధి విద్యార్థులు వనదర్శినికి విచ్చేశారు. అనంతరం అతిథులు పాఠశాల ల్లో నిర్వహించిన వ్యాస రచన,వక్తృత్వం, డ్రాయింగ్ పోటీల లో గెలుపొందిన వారికి మెమెంటోలు అందజేశారు.

## ఘంటసాలకు ఘన నివాళి

**జడ్చర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ఘంటసాల లలిత కళాతోరణం ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు 98వ జయంతి పురస్కరించుకొని తెలంగాణా ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, స్థానిక కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఘంటసాల మధుర గీతాలను స్థానిక కళాకారులు ఆలపించారు. ఘంటసాల పాటలు మరువలేనివని ఈ కార్యక్రమం నిర్వహించిన కళాకారులకు చైర్ పర్సన్ పుష్పలత, కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక సంగీత కళాకారులను ఘనంగా సన్మానం చేశారు. ఘంటసాల లలిత కళాతోరణం సభ్యులు దారా రాముకుమార్,దత్తు కుమార్, నాగిరెడ్డి, గోపాలరావు, పుదత్తు కృష్ణమోహన్, సంగీత మాస్టారు నరసింహగౌడ్, చలపతి, రాధాకృష్ణ బాలస్వామి, బాలరాజు, మనోహర్, లక్ష్మయ్య, ఇతర గాయకులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా వాకిటి ఆదిత్య



జిల్లా అధ్యక్షుడిగా గెలుపొందిన వాకిటి ఆదిత్య

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు4 ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన వాకిటి ఆదిత్య గెలుపొందారు. గత రెండు నెలల క్రితం ఆన్లైన్లో నమోదైన ఓటింగ్ ద్వారా బుధవారం ఫలితాలు వెల్లడించారు. 3985 ఓట్లతో తన సమీప అభ్యర్థి దివాకర్ పై గెలుపొందాడు. తన తర్వాతి స్థానంలో 4227 ఓట్లు పోలైన దివాకర్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వాకిటి ఆదిత్యను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మెగారెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని,యువతకురాజకీయాల్లో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ పుట్టపాకల మహేష్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు ఉచిత చెకప్

**- డాక్టర్ స్వరూపారాణి వెల్లడి**

**నాగర్‌కర్నూల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఇటీవలే ప్రారంభమైన వీణ హాస్పిటల్‌లో గర్భిణులకు ఉచిత చెకప్ నిర్వహిస్తున్నట్లు గైనకాలజిస్ట్ స్వరూపారాణి తెలిపారు. వీణ హాస్పిటల్‌లో నవంబరు 25నుంచి జనవరి 1వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నగర్భిణులకు ఉచిత అల్ట్రాసౌండ్, చెకప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అవసరమున్న ల్యాబ్‌పై కూడా 20శాతం, మెడిసిన్‌పై 10శాతం డిస్కౌంట్ కూడాఅందజేయనున్నట్లు తెలిపారు. తమ వద్ద డెలివరీ చేసుకున్న వారికి ఉచితంగా బేబి కిట్ కూడా అందజేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఇతర ఆరోగ్య సేవల కోసం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు పేరు నమోదు చేసుకున్న వారికిఒక రోజు ఓపీఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు.కావునా గర్భిణులుసద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## వారిపై కేసు నమోదు చేయండి: హైకోర్టు ఆదేశం

**మహబూబ్‌నగర్, డిసెంబరు4, ప్రభాతవార్త:** మీడియా ముసుగులో అక్రమ భూ వ్యాపారం చేస్తూ ఓ లోకల్ చానల్ పేరుతో చలామణి అవుతున్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని, కేసు నమోదు చేయాలని కోరితే మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు పట్టించుకోలేదని, దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయాలని ఆదేశించినట్లు సామ లింగంగౌడ్ మీడియాకు తెలిపారు. ఈమేరకు గత శుక్రవారం(29నవంబరు) మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని హైకోర్టు ఉత్తర్వుల కాపీలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు లింగం గౌడ్ మాట్లాడుతూ ఓ చానల్ ఓనర్ అతని తన మిత్రులతో కలిసి లేని భూమికి తప్పుడు పత్రాలుసృష్టించి పాలకొండ సర్వేనెంబర్ 272లో 3ఎకరాల భూమిని అక్రమంగా మైనార్టీ మహిళలకు విక్రయించారని తెలిపారు.ఇదే విషయమై మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే కేసునమోదు చేయలేదని, అందుకే తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు.

## డీఈఓ గోవిందరాజులుకు సన్మానం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 4 ప్రభాతవార్త:** చదువు తో పాటు చిన్నారుల్లోదాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రభుత్వం బాలకేంద్రాన్ని స్థాపించిందని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి బాల కేంద్ర కన్వీనర్ గోవిందరాజులు అన్నారు. బుధవారం జిల్లా బాల కేంద్రం సిబ్బంది, బాలకేంద్ర సూపరిండెంట్ లు పూల మాల శాలువ, తలపా గతో సత్కరించారు. అనంతరం డిఈవో మాట్లాడుతూ ప్రతి రోజు సాయంత్రం 5గంటలనుండి 7గంటలవరకు తమకు నచ్చిన సాంప్రదాయ కళా అంశాలను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యాలయంలో బాలకేంద్ర సూపరింటెండెంట్ మహిపాల్‌రెడ్డి, సంగ నర్సింహులు, వసంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాయిని జైపాల్

**వంగూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త:** చారకొండ మండలం తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు నాయిని జైపాల్ బుధవారం వెలువడిన యూత్ కాంగ్రెస్ ఫలితాలలో అత్యధికంగా ఓట్లు సాధించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఆన్‌లైన్ ఓటింగ్‌లో జైపాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామినేషన్ దాఖలు చేసి విష్పక్షపాతంగా నిర్వహించిన ఎన్నికలలో జైపాల్ విజయం సాధించారు.వంగూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నారమోని చంద్రశేఖర్ ఇటివల ఆన్‌లైన్ ఓటింగ్ ద్వారా నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో అత్యధిక ఓట్లు సాధించి వంగూరు మండలయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా నారమోని చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించిన యూత్ కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.గెలుపుకు సహకరించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడువంశీకృష్ణ, ప్రచార కమిటీ చైర్మన్ పాండురంగారెడ్డి, మండల నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

## వికలాంగురాలికి త్రీ వీలర్ అందజేత

**చిన్నంబావి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మి పల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు మానపాడు శ్రీదేవికి ఉమ్మడి వీపనగండ్ల మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ రేమొద్దుల ఖథాలులు సొంత ఖర్చులతోత్రీ వీలర్ స్కూటీని అందజేయడం జరిగింది. లక్ష్మిపల్లి గ్రామంలో కాళ్లు లేక భూమిని తన చేతులతో పట్టుకొని నడిచే మానపాడు శ్రీదేవి తండ్రి పెద్ద పోషన్న అనారోగ్య కారణంగా,రోడ్డు ప్రమాదంలో సోదరుడు గురువయ్య మృతి చెందడంతో కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయారు. ఉన్న అన్న గురువయ్య లక్ష్మిపల్లి స్టేజి దగ్గర యాక్సిడెంట్ అయి చనిపోవడం, కుటుంబ భారం వృద్ధురాలైన తల్లి, తన పైన పడడంతో చేతనైన పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఆ కుటుంబం యొక్క దీన పరిస్థితిని చూసిన ఉమ్మడి వీపనగండ్ల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ మనసు చలించి ఆమెకు సహాయం చేయాలనే ఆలోచనతో కృష్ణ ప్రసాద్ యాదవ్ మిత్రుడు రేమొద్దుల ఖథాలు సహకారంతో హోండా యాక్టివామూడు చక్రాలపెట్రోల్ బండిని బుధవారం ఆమెకు అందజేయడం జరిగింది. శ్రీదేవి మాట్లాడుతూ జీవితాంతం రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పునూరు మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్,వడ్డేమాన్ బిచ్చన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇటిక్యాల భాస్కర్ యాదవ్,పాటిమీద నీలయ్య యాదవ్, సత్య నారాయణ యాదవ్, వెంకట్‌రాముడు యాదవ్, కృష్ణయ్య యాదవ్, చెన్నమోని వెంకట్ రాముడుయాదవ్, పాటిమినీ మద్దిలేటి యాదవ్, మినిగే నాగేష్‌నాయుడు, గోవులరామకృష్ణ,సంపంగి భాస్కర్, గుజ్జుల నరసింహా నాయుడు, గ్రామ వ్యూహకర్త ఇటిక్యాల సురేష్ యాదవ్, పాటిమినీ మోహన్ యాదవ్ యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాస్ పరీక్షను పరిశీలించిన మండల విద్యాధికారి

**పెబ్బేరు డిసెంబరు 4 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక పాఠశాల చెంచువాడ నందు జాతీయ స్థాయిలో విద్యార్థుల అభ్యసన ఫలితాలను మదింపు చేస్తూ,భవిష్యత్తులో విద్యావ్యవస్థలో తీసుకొచ్చే కరికులంలో మార్పుల కోసం, విద్యార్థుల అభ్యసన స్థాయిని పరీక్షించేందుకు దేశవ్యాప్తంగా ఎంపిక చేసినటువంటి పాఠశాలలో న్యాస్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.న్యాస్ పరీక్షకేంద్రం పిఎస్ చెంచువాడ పాఠశాలను,పెబ్బేరుమండల విద్యాధికారి ఎస్ జయ రాములు సందర్శించి సర్వేనిర్వహిస్తున్నటువంటి విధానాన్ని,పరీక్ష రాస్తున్నటువంటివిద్యార్థులను పరిశీలించారు.కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు ఏ విష్ణువర్ధన్‌రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి చిన్నరాములు, సెంటర్ పరిశీలకులు రాజశేఖర్, ఫీల్డ్ ఇన్విజిలేటర్స్ పాల్గొన్నారు.